క్లుప్తంగా

కొనసాగుతున్న పశువైద్య శిబిరాలు



పశువులకు టీకాలు వేస్తున్న సిబ్బంది

ఇచ్చోడ: మండలంలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం కొనసాగుతోంది. ఆదివారం మండలంలోని దేవుల్‌నాయక్‌తండా, రగుగూడ గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. సిబ్బంది పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శేఖర్, దేవు రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

నేరడిగొండ: విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ముత్యాలిబాయి హమ్ము నాయక్ వెల్ఫేర్ సొసైటీ వెంకటాపూర్ అధ్యక్షుడు ఆడే నూర్‌సింగ్ నాయక్ అన్నారు. పదో తరగతి పరీక్షలు రాయనున్న కేజీబీవీ విద్యార్థులకు ఆదివారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే రాణిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో రజిత, ఉపాధ్యాయులు, సొసైటీ సభ్యులు అర్జున్, ఆడే అక్షయ నాయక్, ఆడే హర్షిత్ నాయక్, శివ చరణ్ పాల్గొన్నారు.

రిమ్స్‌లో అన్నదానం

ఆదిలాబాద్‌టౌన్: స్మైల్ సొసైటీ ఆధ్వర్యంలో రిమ్స్‌లో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ సభ్యులు కేమ శ్రీకాంత్ మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాల నుంచి ఆస్పత్రికి వచ్చే రోగుల బంధువులు ఆకలితో అలమటించకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి పేదలకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు సురేశ్, సాయిగౌడ్, రామకృష్ణ, రాధకృష్ణ, సాగర్, గంభీర్ పాల్గొన్నారు.

గోడం నగేశ్‌ను కలిసిన ఆర్య వైశ్య సంఘం నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను ఆర్యవైశ్య సంఘం నాయకులు కలిశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. బీజేపీ ఆయనకు టికెట్ కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన గెలుపుకు కృషి చేస్తామన్నారు. కలిసిన వారిలో జనగం సంతోష్, పడిగల మధుకర్, దయాకర్, వామన్, లింగయ్య, భాస్కర్, సురేశ్ కోలావార్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

కైలాస్‌నగర్: కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఆదివాసీ కోఆర్డినేటర్‌గా నియయాకమైన సెడ్మకి ఆనందరావును అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి శనివారం సన్మానించారు. ప్రజాసేవభవన్‌లో పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు.

వాహనాల తనిఖీ



డ్రంకెన్ డ్రైవ్ పరీక్ష చేస్తున్న ఎస్సై రాధిక

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణ పోలీసులు ఆదివారం జిల్లా కేంద్రంలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ప్రత్యేక బృందాలుగా విడిపోయిన పట్టణంలోని ప్రధాన కూడళ్లలో తనిఖీలు చేపట్టారు. వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్ టెస్టులు నిర్వహించి మద్యం సేవించిన వారిపై కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ సీఐ ప్రణయ్, రూరల్ సీఐ ఫణీందర్, ఎస్సైలు పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే ఆరా



బాలుడితో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే

ఉట్నూర్‌రూరల్: పొద్దు పొడుపు.. బొజ్జన్న అడుగు కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే గల్లీగల్లీ తిరుగుతూ సమస్యలను తీరా తీస్తూ.. వెంటనే పరిష్కరం చూపుతూ ముందుకెళ్తున్నారు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ఆదివారం పట్టణ కేంద్రంలోని బోయవాడ, శాంతినగర్ కాలనీకి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అజయ్ అనే బాలుడు నరాల బలహీనతతో బాధపడుతూ కదలలేని స్థితిలో ఉండడంతో వీల్ చైర్ అందజేశారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సలీం, బిరుదుల లాజర్, అహ్మద్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన రోడ్డు పనులు



అర్థాంతరంగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణం

- మూడు నెలలుగా ప్రారంభ దశలోనే
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని రెండు కిలో మీటర్ల పొడువున ప్రారంభమైన ప్రధాన రాహదారి పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. మూడునెలలుగా ప్రారంభ దశలోనే పనులు కొనసాగుతున్నాయి. నిర్మల్ బైపాస్ నుంచి ఆదిలాబాద్ బైపాస్ వరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణంతో పాటు డివైడర్, సెంట్రల్ లైటింగ్ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 13 కోట్లు నిధులు మంజూరు చేస్తూ.. టెండర్ ప్రకియ పూర్తి చేసింది. సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి కొన్ని రోజులకే పనులను నిలిపివేశారు.

ఇంకా ప్రారంభంలోనే..

రూ. 13 కోట్లు మంజూరై పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ జనవరిలో పనులు ప్రారంభించారు. మూడు చోట్ల పైపు కల్వర్టులు నిర్మించిన కాంట్రాక్టర్, మరో రెండు చోట్ల బాక్స్ కల్వర్టుల పనులు ప్రారంభించ లేదు. ఆదిలాబాద్ బైపాస్ వద్ద రోడ్డును ఒకవైపు 500 మీటర్ల రోడ్డును తవ్వి వదిలేశాడు. మూడు నెలలు అవుతున్నా.. పనులు ప్రారంభ దశలోనే నిలిచిపోయాయి.

చొరవ తీసుకోని అధికారులు..

రెండున్నర కిలో మీటర్ల పొడవున్న రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. ఈ గుంతల్లో వర్షం నీరు నిలవడంతో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రోడ్డు పనులు పూర్తి చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

వర్షాకాలంలో తప్పని తిప్పలు

నిత్యం ఈ రోడ్డు గుండా వందలాది బస్సులతో పాటుగా ఇతర వాహనాలు తీరుగుతుంటాయి. ఉదయం నుంచి రాత్రి వరకు రోడ్డు రద్దీగా ఉంటుంది. వేసవి ప్రారంభం అయినా.. పనుల్లో పురోగతి లేక పోవడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

పనులు ప్రారంభించాలి



మండల కేంద్రంలో నిర్మించే రోడ్డు పనులు ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. గుంతలు పడిన రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

– కొత్తకాపు రాజు, ఇచ్చోడ

అధికారులు చొరవ తీసుకోవాలి



పనులు ప్రారంభించి మూడు నెలలు అవుతున్నా.. కల్వర్టుల నిర్మాణం తప్ప రోడ్డు పనులు ప్రారంభించ లేదు. సంబంధిత అధికారులు, ప్రజప్రతినిధులు పనులను వేగవంతంగా పూర్తి చేసే విధంగా చొరవ తీసుకోవాలి.

– అమీర్, ఇచ్చోడ

వేసవిలోపే పూర్తి చేయాలి



రోడ్డు నిర్మాణం పనులు వేసవి లోపే పూర్తి చేయాలి. వర్షాకాలంలో పనులు పూర్తి కాకుంటే ప్రజలు చాలా ఇబ్బంది పడుతారు. వర్షాకాలంలో బీటీ రోడ్డు పనుల్లో నాణ్యత లోపిస్తుంది. జూన్ లోపే పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

– గట్టు రవి, ఇచ్చోడ

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

తలమడుగు: మండలంలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసామని ఎంఈవో నారాయణ తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, బరంపూర్ జెడ్పీ పాఠశాలలో 196 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని సూచించారు. విద్యార్థులు సమయానికి కంటే ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.

నార్నూర్: పదో తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పా ట్లు పూర్తి చేశామని ఎంఈవో రాపెల్లి ఆశన్న అ న్నారు. ఆదివారం ఉమ్మడి మండలంలో మూ డు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నార్నూర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 208, తాడిహత్నూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 191, గాదిగూడ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలుర పాఠశాలలో 165 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈమూడు కేంద్రాల్లో మొత్తం 564 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. విద్యార్థులు సరైన సమయంలో పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలని, మాస్ కాపీయింగ్ తవ్వికుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పాయల్ శంకర్‌కు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రామస్తులు

జైనథ్: మండలంలోని పూసాయి గ్రామంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను గ్రామస్తులు, బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మొదటి సారిగా గ్రామానికి విచ్చేసిన ఆయనకు డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. గెలిచిన తరువాత పూసాయిలో రూ. 5 లక్షలతో సీసీరోడ్డు మంజూరు చేసామని, రానున్న రోజుల్లో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్, కట్కం రాందాస్, రమేశ్, కరుణాకర్ రెడ్డి, వేదవ్యాస్, గంగాధర్, సంజూ రాష్ట్రపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

‘రైతుల పక్షపాతి కాంగ్రెస్’



సమావేశంలో మాట్లాడుతున్న సతీశ్‌రెడ్డి

కడెం: నాటి వైఎస్సార్ నుంచి నేటి రేవంత్‌రెడ్డి వరకు కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టించుకోకపోవడంతోనే కడెం ప్రాజెక్ట్ డేంజర్ జోన్‌లోకి వెళ్లిందన్నారు. ప్రాజెక్ట్ గేట్లు తెగినా మరమ్మతులకు నిధులు మంజూరు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం కడెం ప్రాజెక్ట్ గేట్ల మరమ్మతులకు రూ.5.46 కోట్లు, విద్యుత్ మరమ్మతులకు రూ.3.81 కోట్లు మంజూరు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు ఆయకట్టు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు వాజీద్‌ఖాన్, జగన్ రెడ్డి, సత్యం, సలీం, రహీం, సత్యంచారి, యాదగిరి, ఆశోక్, భీమేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తాంసి: మండలంలోని పొన్నారి, కప్పర్ల గ్రామాల్లో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శించారు. కప్పర్ల గ్రామానికి చెందిన మల్లెల అక్షయ్ రెండు రోజుల క్రితం విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. పొన్నారి గ్రామానికి చెందిన జూనియర్ అసిస్టెంట్ మలపతి స్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. కుటుంబాలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట రమణ, మహేందర్, అశోక్, రజనీకాంత్ రెడ్డి, అరుణ్ ఉన్నారు.

తలమడుగు: మండలంలోని కోత్తుర్, తలమడుగు గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబసభ్యులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి బంధువులు, కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు.

నాగోబా ఆలయంలో గోడం నగేశ్ పూజలు

ఇంద్రవెల్లి: ఆదివాసీల ఆరాధ్యదైవం కేస్లాపూర్ నాగోబా ఆలయంలో ఆదివారం బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయనను మెస్రం వంశీయులు శాలువాతో సన్మానించారు. ధర్మసాగర్‌లో నిర్వహించిన బండరా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కనక తుకారం, మెస్రం తుకారం, కనక హనుమంత్‌రావ్, కోవా రాజేశ్వర్, కోరెంగా సుంగు, జైస్వాల్ శివకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా భీమన్న పండుగ



పూజలు చేస్తున్న నాయక్‌పోడ్ నాయకులు

ఆదిలాబాద్ రూరల్: మావల మండలంలోని ఓ కళాశాల వద్ద నాయకపోడ్ సంఘం ఆధ్వర్యంలో భీమన్న పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుల సంఘం, ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. భీమన్న వద్ద ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భీమన్న ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పల్ల సత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు తమ్మల గంగన్న, శ్రీనివాస్ నారాయణ, దివాకర్, లక్ష్మణ్, ప్రభాకర్, వీరన్న, ఆశన్న పాల్గొన్నారు.

లచ్చంపూర్‌లో వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

తలమడుగు: మండల మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం లచ్చంపూర్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు వినీత్, వైద్య సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు క్రాంతికుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు ఉచితంగా అందాలనే ఉద్దేశంతో గిరిజన గ్రా మాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రూపాని, శ్రీనివాస్, రాజేష్, మేక దత్తు, కాడ శ్రీనివాస్, దత్తు పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలు

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని కైలాస్‌నగర్‌ని శ్రీసత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో సత్య సాయి ప్రశాంతి నిలయంలో ఆదివారం సామూహిక సత్యసాయి వ్రతాలను నిర్వహించారు. కార్యక్రమానికి శ్రీ సత్య సాయి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. 18వ పర్తియాత్రలో భాగంగా సామూహిక సత్యసాయి వ్రతాలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



సుహాసిని రెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

ఆదిలాబాద్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సోమవంశీయ సహస్రర్జున క్షత్రియ సమాజ్ మహిళా మండలి ఆధ్వర్యంలో సంఘ భవనంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు హాజరై మాట్లాడారు. మహిళల అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. స్త్రీ సాధికారికత దిశగా ప్రతిఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల సభ్యులు సుహాసిని రెడ్డిని సన్మానించారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి



కండువా కప్పుతున్న శ్రీనివాస రెడ్డి

కైలాస్‌నగర్: ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రజా సేవభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో పేదలకు ఎంతో లబ్ధి కలుగుతుందన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలోనూ సత్తా చాటాలని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేలా నాయకులు, కార్యకర్తలు సమష్టి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆశమ్మ, సంతోష్, గంగారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి



బహుమతులు అందజేస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని తంతోలి గ్రామంలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు, రన్నరప్‌గా నిలిచిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, స్నేహ భావం పెంపొందడంతో పాటు శారీరకంగా దారుఢ్యంగా ఉంటారన్నారు. క్రీడాకారులు క్రీడా నైపుణ్యాలను నిరంతరం మెరుగుపర్చుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంద్రత్ రమేశ్, నాయకులు సెవ్వ జగదీష్, రాజు, విజ్జగిరి నారాయణ, రమణ, నవాతే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సామూహిక నిశ్చితార్థాలు

ఇంద్రవెల్లి: మండలంలోని అంజీ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో సామూహికంగా నిశ్చితార్థ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్ ఆదివాసీ సమాజ్ జిల్లా అధ్యక్షుడు ముకాడే విష్ణు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు జంటలకు సామూహికంగా నిశ్చితార్థం నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, జిల్లా అధికారులు, ప్రముఖులు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులేవి?





ప్రమాదకరంగా కామోల్ రోడ్డు

భైంసారూరల్: మండలంలోని కామోల్ గ్రామ సమీపంలో రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. భారీవర్షాలకు రోడ్డు రెండు చోట్ల దెబ్బతినడంతో రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. పలువురు వాహనదారులు అదుపుతప్పి కింద పడిన ఘటనలున్నాయి. రోడ్డు మరమ్మత్తుల విషయమై అధికారులకు విన్నవించినా.. పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలిపారు. రోడ్డుకు మరమ్మతులు చేసి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న సీఐ రాజారెడ్డి

భైంసాటౌన్: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ డి. రాజారెడ్డి అన్నారు. పట్టణంలోని రాహుల్‌నగర్‌లో ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 86 ద్విచక్ర వాహనాలు, మూడు కార్లు, రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని, ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్లు, మెసేజ్‌లకు స్పందించవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు, పలువురు కానిస్టేబుళ్లు ఉన్నారు.

కరాటే సాధనతో ఆత్మరక్షణ



విద్యార్థులకు పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ గజ్జారాం

కుంటాల: ఆత్మరక్షణకు కరా టే సాధన ఉపయోగపడుతుందని ఎంపీపీ ఆప్క గజ్జారాంయాదవ్, జపాన్ కరాటే అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తేజేందర్‌సింగ్ పేర్కొన్నారు. ఆదివారం కుంటాలలోని విజయసాయి పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 27 మందికి బెల్టులు,గ్రేడింగ్ పత్రాలు అందజేశారు. ఏఎస్సై దేవ్ రావు, ప్రిన్సిపాల్ స్వప్న, వైస్‌ప్రిన్సిపాల్ మురళి, చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎ.భూషణ్, మాస్టర్లు రాజ్‌కుమార్, వంశీ, రీజక్‌సింగ్, గజేందర్, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.